జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం, మార్చి 1, 2026 పేజీలు: 6

### పదో తరగతి పరీక్షల్లో వందశాతం
# ఫలితాలే లక్ష్యం
## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):** పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటి వందశాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు. మిల్లెట్స్‌తో పాటు ఇతర పౌష్టికాహారంతో కూడిన ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు

-మిగతా 2లో..

# సురక్షితంగా వెళ్లండి
# సురక్షితంగా చేరండి

-మీ జాగ్రత్తే మీ కుటుంబానికి రక్షణ -మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్.
- డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో సురక్షిత జీవనం యువతకు జిల్లా ఎస్పీ డి.జానకి పిలుపు
-అర్రైవ్ అలైవ్" కార్యక్రమంలో రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )** తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో, వాసవి డిగ్రీ కళాశాలలో నిఅర్రైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి పాల్గొని యువతకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. యువతలో సరైన అవగాహన పెంపొందితే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ తెలిపారు. డిఫెన్సివ్ డ్రైవింగ్

-మిగతా 2లో..

### జిల్లా కలెక్టర్‌గా కుష్బూ గుప్తా
# బాధ్యతలు

## - ప్రజా సమస్యల పరిష్కారం, జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కలసికట్టుగా పని చేయాలని పిలుపు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఖుష్బూ గుప్త మహబూబ్‌నగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా శనివారం కలెక్టరేట్ చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం అధికారులతో సమావేశమై పరిపాలనా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్, గృహ నిర్మాణ శాఖ పీడీ ఉపేందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, డీపీఆర్ఓ శ్రీనివాస్, డీఎస్ఓ గంప శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ

-మిగతా 2లో..



# ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

## -విద్యార్థులు మేధస్సుకు పదను పెట్టి అద్భుతమైన ప్రదర్శనలు



6లో

# పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలే లక్ష్యం






ఏకాగ్రతతో చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు.పరీక్షల భయాన్ని దూరం చేసుకుని మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా సిద్ధమవ్వాలని అన్నారు.వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి పునశ్చరణ చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చున్నారు.పరీక్షల సమయంలో తగినంత నిద్రపోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను పరిశీలించి సాధన చేస్తే పరీక్షలపై మంచి అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌గా కుష్బూ గుప్తా బాధ్యతలు

డీఎం రవి నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఏఓ సువర్ణ రాజ్, ఇస్రా నాయక్ తదితర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సమర్థ అమలు, జిల్లా అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఫలితాలు సాధ్యమవుతాయని, ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.

జిల్లా సమగ్ర అభివృద్ధి దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



# సురక్షితంగా వెళ్లండి సురక్షితంగా చేరండి

అనేది ప్రమాదాలను ముందుగానే ఊహించి జాగ్రత్తగా వాహనం నడపడం అని వివరించారు. చుట్టూ ఉన్న పరిస్థితులను గమనించడం, ఇతరుల తప్పిదాలను అంచనా వేయడం, వేగ నియంత్రణలో ఉంచడం, సురక్షిత దూరం పాటించడం వంటి అలవాట్లు ప్రాణాలను కాపాడతాయని చెప్పారు.

మొబైల్ ఫోన్ వినియోగం, అలసట లేదా నిద్రాహార స్థితిలో డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మరియు వెనుక ప్రయాణికులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ స్ట్రాప్ సరిగా బిగించుకోవాలని సూచించారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాద సమయంలో ప్రాణ రక్షణ పొందవచ్చని వివరించారు.

ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి అలవాట్లు యువత ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం శిక్షార్హ నేరమేకాక ప్రాణాలకు ప్రమాదకరమని, స్పందన వేగం తగ్గి ప్రమాదాల అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, స్టాప్ లైన్ దాటకపోవడం, జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు మార్గం ఇవ్వడం వంటి నియమాలు ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. భారీ వాహనాల సమీపంలో ప్రయాణించేటప్పుడు బ్లైండ్ స్పాట్స్ గుర్తుంచుకోవాలని, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని, ముందుకు అకస్మాత్తుగా ప్రవేశించవద్దని హెచ్చరించారు. పాఠశాలలు, మార్కెట్లు, కాలనీలు వంటి ప్రాంతాల్లో వేగం తగ్గించి పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటేటప్పుడు సహాయం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని చెప్పారు.

కార్యక్రమంలో కళాబృందం సభ్యులు రోడ్డు ప్రమాదాల తీవ్రతను వివరించగా, అనంతరం ఎస్పీ పిపిటి ప్రజెంటేషన్ ద్వారా ఇటీవల జరిగిన ప్రమాదాలు, వాటి కారణాలు విద్యార్థులకు వివరించారు. ఇకముందు ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు చేయకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం మరియు డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్, ఉమెన్ పీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ కొండా స్వామి, అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్, కరస్పాండెంట్ శ్రీనివాసయ్య, షీ టీం సభ్యులు, కళాబృందం సభ్యులు, ఐటీ కోర్ టీం, ఎస్ఐ రవి మరియు సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి...




**మాగనూర్, ప్రజా జ్యోతి(జనవరి 28)**

మాగనూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నమ్మదగిన వ్యక్తుల సమాచారం మేరకు ఎస్ఐ అశోక్ బాబు మరియు పోలీస్ సిబ్బందితో కలిసి ఈరోజు సాయంత్రం అందజ 5:00 గంటలకు కొత్తపల్లి గ్రామ శివారులో ఒక వ్యవసాయ పొలంలో పేకాట రాయులు పెకట అడుతుండగా పోలీసు వారు సంగటన స్థలములో 4 గురు వ్యక్తులని పట్టుకొనగా, అక్కడ నుండి మరో ముగ్గురు వ్యక్తులు పారిపోయారు. పట్టుకొన్న వ్యక్తులనుండి మోతం 4950 /- రూపాయలు మరియు పేక ముక్కలను స్వాదినం చేసుకొని పిఎస్ కు తీసుకుని వచ్చి కేసు నామోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ అశోక్ బాబు తెలిపాడు.

## మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా ఇంటర్ రెండవ సంవత్సరం ఆంగ్ల పరీక్ష

**మల్దకల్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం నిర్వహించిన ద్వితీయ సంవత్సరం ఆంగ్ల భాషా పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు సీఎస్ నరసింహులు,విభాగాధికారి శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పరీక్షకు మొత్తం 64 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా,అందులో 64 మంది హాజరైనట్లు వెల్లడించారు.పరీక్షా నిర్వహణ క్రమబద్ధంగా సాగిందన్నారు.పరీక్ష కేంద్రాన్ని సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు బాలకృష్ణ,బాలస్వామి పర్యవేక్షించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పరీక్ష విజయవంతంగా పూర్తయిందని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నేటి కార్యక్రమాల వివరాలు

నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 28ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉదయం 09:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నాగర్ కర్నూల్ లో తిమ్మాజిపేట మండలానికి సంబందించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారు.11.00 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రెడ్డి సేవాసమితి ఫంక్షన్ హాల్ ప్రారంభహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు.మ : 12.30 గంటలకు పట్టణంలోని సాయి గార్డెన్స్ లో జరిగే సనాతన ధర్మ పరిరక్షణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు.కావున పట్టణ మరియు మండలాల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



# మాదిగల అమరవీరులను స్మరించుకోవాలి

## 30 ఏండ్ల పోరాటం ఫలితమే నాడు మాదిగ జాతికి ఉప కులాలకు ఉద్యోగాలు.



**కొల్లాపూర్ 28 ప్రజాజ్యోతి**

కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న ఆర్డీవో కార్యాలయం ఆవరణలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకుడు మంద నరసింహ జిల్లా నాయకులు పుట్టపాగా రాము మాదిగ మాట్లాడుతూ. మార్చి 1న ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మూడు దశాబ్దాలు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమానికి ప్రాణ త్యాగం చేసిన మాదిగ బిడ్డలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర జిల్లా మండల గ్రామ గ్రామాలలో అమరవీరుల చిత్రపటాలు పెట్టి పూలమాలలు వేసి వారి ఆశయాలను నినాదాలతో చెప్పి సమర్పించాలని జాతీయ నాయకుడు మందనరసింహ పిలుపునిచ్చారు. మాదిగ అమరవీరుల దినోత్సవం నేడు రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం ప్రతి గ్రామాన అమరవీరుల దినోత్సవం ఎమ్మార్పీఎస్ కమిటీలు జిల్లా మండల ప్రధాన నాయకత్వాలు గ్రామాలలో చిత్రపటాలు పెట్టి అమరవీరులను స్మరించుకుంటూ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వం లో గత 30 యేండ్ల పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించి మాదిగ ఉపకులాల వర్గాల వారికీ గత 75 సంవత్సరాలు రాని విద్య ఉద్యోగ రాని అవకాశాలు, నేడు వర్గీకరణ వచ్చిన తర్వాత అనేక ఉద్యోగాలు మాదిగలకు మాదిగ ఉప కులాలకు వస్తున్నాయి అని వివరించారు. ఇది మన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నాయకుడి నాయకత్వంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల పోరాటం ఫలితం వల్లనే ఏ బి సి డి వర్గీకరణ సాధించుకున్నామని వివరించారు. యావత్తు సమాజానికి తెలియజేసేలా, మన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం 30 యేండ్ల పోరాటానికి అండగా ఉన్న ప్రతి వర్గాన్ని ఆహ్వానించాలని, జాతి కోసం జీవిత త్యాగం చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించాలని కోరుతూ. 30 ఏళ్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాన్ని గుర్తు చేసుకోవాలని మాట్లాడారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చనిపోయిన వారిని స్మరించుకుంటూ సభలు నిర్వహించి విజయవంతం చేయాలనీ జాతీయ నాయకుడు మంద నరసింహ మరో సారి గ్రామాలలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకున్ని గుర్తు చేసుకోవాలి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అమరవీరులను స్మరించుకుంటూ రాష్ట్ర జిల్లా మండల గ్రామలలో సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# కుల వివక్షత, అంటరానితనంపై పౌర హక్కుల దినోత్సవం

## -కులం పేరుతో వివక్ష, అత్యాచారాలు చట్టరీత్యా నేరమే అధికారుల హెచ్చరిక



**చిన్నంబావి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)చిన్నంబావి :**

మండల పరిధిలోని గడ్డ బస్వాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలోని రచ్చకట్ట దగ్గర శనివారం ఉదయం పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అంటరానితనం, కుల వివక్ష, కులం పేరుతో దూషణలు, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి వంటి చర్యలు చట్టరీత్యా నేరాలని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే బాధితులు భయపడకుండా తమకు గానీ, సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల చివరి తేదీన ఒక గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం ద్వారా గ్రామాల్లో కులాలకు అతీతంగా ఐక్యత పెంపొందుతుందని తెలిపారు. అనంతరం ఎస్.ఐ నాగరాజు మాట్లాడుతూ అంటరానితనం పాటించిన వారిపై వర్తించే వివిధ చట్టాలు, సెక్షన్లు, వాటికి విధించే శిక్షల వివరాలను ప్రజలకు వివరించారు. బాల్య వివాహాలు జరిగితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తాను పనిచేసిన వివిధ పోలీస్ స్టేషన్లలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా పేర్కొన్నారు. కొప్పునూర్ ఇంచార్జి ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ఎంత జరిగినా సామాజిక ఆలోచనల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిగిన రెండు నెలల పసిపాప మృతి ఘటనకు కుల వివక్షే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఓ రామస్వామి, ఆర్.ఐ రాములు, గ్రామ సీనియర్ నాయకులు చిదంబర్ రెడ్డి, సర్పంచ్ మల్దకల్, ఉప సర్పంచ్ బీసన్న, అంగన్వాడీ టీచర్ వేణమ్మ, డీపీఓ రాజు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, గ్రామ దళిత ప్రజలు తదితరులు పాల్గొన్నారు. పౌరహక్కులపై గ్రామస్థుల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# ఫోన్‌లో సిమ్ లేకుంటే వాట్సాప్ టెలిగ్రామ్ సేవలు బంద్... మార్చి నుంచి కొత్త నిబంధనలు...



**కొల్లాపూర్ ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి**

వచ్చే నెలనుంచి అమల్లోకి రానున్న సిమ్ బైండింగ్ నిబంధనలు

మెసేజింగ్ యాప్‌లకు ఫిబ్రవరి 28 వరకు గడువు ఇచ్చిన కేంద్రం. వాట్సాప్ వెబ్ కూడా ప్రతి ఆరు గంటలకు ఒకసారి లాగౌట్ అవుతుంది

మార్చి 1వ తేదీ నుంచి వాట్సాప్ టెలిగ్రామ్ వంటి మెసేజింగ్ యాప్‌లకు ఫోన్‌లలో యాక్టివ్ సిమ్ కార్డు తప్పనిసరి. ఈ యాప్స్‌కు సంబంధించిన సిమ్ బైండింగ్ నిబంధనలు వచ్చే నెల నుంచి అమల్లోకి రానున్నాయి ఈ నిబంధన అమల్లోకి వస్తే సిమ్ లేకుండా మెసేంజర్ యాప్స్ ఫోన్‌లో పనిచేయవు. గత సంవత్సరం నవంబరులో ఈ నిబంధనలు ప్రకటించినప్పటికీ వీటిని అమలు చేయడానికి ఆయా సంస్థలకు ప్రభుత్వం ఫిబ్రవరి 28 వరకుగడువుఇచ్చింది. గడువు రేపటితో ముగియనున్నందున ఎల్లుండి నుంచి సిమ్ లేకుంటే ఆయా యాప్స్ ఫోన్‌లోపనిచేయకపోవచ్చు. ఎవరైనా సిమ్ లేకుంటే యాప్స్ ఉపయోగిస్తుంటే కనుక ఆ ఫోన్‌లలో ఈ యాప్ నిలిచిపోతుంది వాట్సాప్ వెబ్ కూడా ప్రతి ఆరు గంటలకు ఒకసారి లాగౌట్ అవుతుంది. వాట్సాప్ టెలిగ్రామ్ సిగ్నల్ అరట్టై వంటి కమ్యూనికేషన్ యాప్స్ దుర్వినియోగాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనను తీసుకువచింది.

## సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎర్రవల్లి/ఇటిక్యాల(ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 28:సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోదండపూర్ ఎస్ఐ తరుణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎర్రవల్లి మండలం పూటన్ దొడ్డి పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం, వ్యక్తిగత వివరాలు లేదా ఫోటోలు పంచుకోవడం, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయడం వలన సైబర్ మోసాలు, హరాస్మెంట్‌కు గురయ్యే ప్రమాదం ఉందని ఎస్ ఐ తరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, ఆన్‌లైన్‌లో మోసపోతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో:ఆర్ ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ, వార్డు మెంబర్స్ డోలు మద్దిలేటి, రవీందర్ బాబు, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తంగిడి సర్పంచ్

## -తంగిడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా: మంత్రి వాకిటి శ్రీహరి




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తంగిడి గ్రామ సర్పంచ్ కంపిలి లింగప్ప తెలిపారు. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో గత స్థానిక ఎన్నికల్లో తంగిడి గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన సర్పంచ్ కంపెనీ లింగప్ప వాడు మెంబర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి తంగిడి గ్రామ సర్పంచ్ కంపెనీ లింగప్పతో పాటు వార్డ్ మెంబర్లకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పట్టుకొమ్మలైన గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని తంగిడి గ్రామాన్ని కూడా గ్రామంలో ఉన్న నాయకులతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో తంగిడి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్న ఉద్దేశంతో వార్డ్ మెంబర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని సర్పంచ్ లింగప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో కున్సి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజప్ప, తంగిడి గ్రామ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రగ్రహణం ఉన్నందున ఈదమ్మ దేవత గుడి తాళం

## తిరిగి వచ్చే మంగళవారం నెల పూజ...ఆలయ కమిటీ

**కొల్లాపూర్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

ఈదమ్మ జాతరకు చుట్టుముట్టు పక్కల ఉన్న గ్రామం ప్రజలు మంగళవారం రోజు నెల పూజ ఉన్నందున జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కానీ మంగళవారం రోజు చంద్రగ్రహణం ఉన్నందున ఈదమ్మ తల్లి దేవత గుడి తలుపులు మూయబడుతున్నది.

కొల్లాపూర్ పట్టణ ప్రజలకు మరియు చుట్టుముట్టు ఉన్న గ్రామ ప్రజలకు ఆదర్శ రైతు సంఘం అధ్యక్షులు బరిగెల సత్యనారాయణ మేకల రాముడు మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతిని కలిసి రేపు మంగళవారం అనగా 03వ తేదీన చంద్రగ్రహణం ఉన్నందువలన ఈదమ్మ జాతర దేవత గుడి మోయవేయబడుతున్నది, కాబట్టి దర్శనానికి వచ్చే భక్తులకు ఈదమ్మ తల్లి దేవత దర్శనం చంద్రగ్రహణం ఉన్నందువలన బ్రాహ్మణులను అడగగా పంచాంగం ద్వారా 3వ తేది మంగళవారం రోజు చంద్ర గ్రహణం ఉన్నందువలన ఈదమ్మ తల్లి దేవాలయం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఈదమ్మ తల్లి గుడి తాళం వేయబడుతుంది అని ఆలయ కమిటీ పిలుపు. భక్తులు దీని గమనించి మరుసటి వచ్చే మంగళవారం నెలపూజ అనగా 10-03-26 అట్టి కార్యక్రమం మళ్లీ యధా మామూలుగా జాతర జరుగుతుందని ఆలయ కమిటీ వివరించారు. ఇట్టి విషయాన్ని ఏదమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తులు గమనించాలని ఆలయ కమిటీ వెల్లడించారు.



# 34 ఏళ్ల విశిష్ట సేవలకు గౌరవం.. హెడ్ కానిస్టేబుల్ వెంకయ్యకు ఘన వీడ్కోలు

## - పదవీ విరమణ సహజ ప్రక్రియే కానీ సేవలే శాశ్వతం : ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్-1751 వెంకయ్యకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి వెంకయ్యను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియ అయినప్పటికీ విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజాసేవ భావన ఉద్యోగిని ప్రత్యేకంగా నిలబెడతాయని తెలిపారు. వెంకయ్య తన 34 ఏళ్ల సర్వీస్ కాలమంతా బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. సహచరులతో సత్సంబంధాలు కలిగి, అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా పూర్తి చేసిన విధానం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పోలీసు శాఖకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖ తరఫున అందవలసిన అన్ని రకాల రిటైర్మెంట్ ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన సందర్భాల్లో శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రుక్మిణి భాయ్, సీసీ రామ్ రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని వెంకయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.



# డ్రైవింగ్ ముందు చూపు సురక్షిత ప్రయాణానికి మొదటి అడుగు

- చూపు స్పష్టంగా ఉంటే ప్రయాణం సురక్షితం
- డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు
- నిఅరైవ్ అలైవ్"లో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి
- ఎస్పీ డి.జానకి సందేశం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజన్ గార్డెన్‌లో నిఅరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రారంభించారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ యేజాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్లకు మంచి చూపు ఉండటం రోడ్డు భద్రతలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఎదురుగా వచ్చే వాహనాలు, అడ్డంకులను ముందుగానే గుర్తించవచ్చని, ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా రాత్రి డ్రైవింగ్ సమయంలో చూపు సమస్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశముందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి డ్రైవర్ నిరంతరం కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవర్ సురక్షితంగా వాహనం నడిపితే ప్రయాణికులు కూడా సురక్షితంగా గమ్యానికి చేరుకుంటారని చెప్పారు. డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా కుటుంబ సభ్యులు, ప్రయాణికులు మరియు ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు.

డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచిస్తూ సీట్ బెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం, ఇండికేటర్లు వినియోగించడం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలను వివరించారు. హైవే డ్రైవింగ్‌లో సరైన క్లియరెన్స్‌తో కుడి వైపు నుంచి మాత్రమే ఓవర్టేక్ చేయాలని, సడెన్ బ్రేక్‌లను నివారించాలని సూచించారు. భారీ వాహనాల సమీపంలో డ్రైవింగ్ సమయంలో బ్లైండ్ స్పాట్స్‌లో ప్రయాణించవద్దని, తగినంత దూరం పాటించాలని, భారీ వాహనం మలుపు తిరిగేటప్పుడు దూరంగా ఉండాలని హెచ్చరించారు. డ్రైవర్ల ఆరోగ్య పరిశీలనతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర రెడ్డి, టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద ఎత్తున డీసీఎం డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.





# మద్దూరులో గీతాంజలి హై స్కూల్‌లో ఘనంగా వైజ్ఞానిక మేళ







**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి28:**

నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ లో జాతీయ సైన్స్ డే సందర్భంగా వైజ్ఞానిక మేళను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు,అంతరిక్ష విజ్ఞానం, ఆధునిక సాంకేతికతలకు సంబంధించిన పలు శాస్త్రీయ నమూనాలు మరియు ప్రయోగాలను ప్రదర్శించారు. ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం,సృజనాత్మకత మరియు పరిశోధనా ఆసక్తిని పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రాజెక్టుల రూపకల్పనలో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు.

## పెబ్బెటి గంగన్న కుటుంబా న్ని పరామర్శించిన బిజెపి పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్ లేని. సుధాకర్ రావు

**కొల్లాపూర్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

పెద్దకొత్తపల్లి మండలం పరిధిలో ఉన్నకల్వకోల్ గ్రామంలో పెబ్బేటి గంగన్న వెంకటస్వామి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న బిజెపి కొల్లాపూర్ ఇన్చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు, గంగన్న వెంకటస్వామి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తూ వారి కుటుంబ నిమిత్త ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు బిజెపి మండల అధ్యక్షులు దేశ మోని పరశురాముడు బీజేవైఎం మండల అధ్యక్షులు అమ్మపల్లి మల్లేష్ మరియు మండల కార్యదర్శి పూజారి చంద్రశేఖర్ ఏడో వార్డు మెంబర్ పెబ్బేటి జ్యోతి మరియు వెంకట్ గౌడ్ అబ్దుల్ శివ గువ్వల సూరి రాజు బినమోని శివుడు మరియు బిజెపి రాష్ట్ర జిల్లా మండల పదాధికారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# టీ ఎస్ సీ పీ ఎస్ ఈ యు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**– సీపీఎస్ రద్దు కోసం ఐక్య పోరాటం పిలుపు**
**– ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరా చేతుల మీదుగా విడుదల**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సీపీఎస్ సాధన సమితి ఆధ్వర్యంలో టీ ఎస్ సీ పీ ఎస్ ఈ యు 2026 క్యాలెండర్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సీపీఎస్ పూర్తిగా రద్దు అయ్యే వరకు కలిసికట్టుగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని, ఓపీఎస్ సాధన కోసం సంఘాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే సీపీఎస్ ఉద్యోగుల మూలవేతనం నుంచి 10 శాతం కోత విధించారని, అదనంగా ఈహెచ్ఎస్ పేరుతో మరో 1.5 శాతం కోత విధించడం ఉద్యోగులపై అదనపు భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి చందా లేకుండా ఈహెచ్ఎస్ అమలు చేయాలని, పదవీ విరమణ అనంతరం కూడా అదే విధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే డీఏ బకాయిలను వంతుల వారీగా కాకుండా ఏకమొత్తంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీ అనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ మాధవి, ఆర్ఎంఓలు డాక్టర్ జరీనా బాను, డాక్టర్ శిరీష్, డాక్టర్ సమత, ఉమలత, నర్సింగ్ సూపరింటెండెంట్ అల్బినా, సుజాత, సిహెచ్ఓ రామ్ నాయక్, నర్సింగ్ ఆఫీసర్లు రామనాయుడు, శ్రీదేవి, ప్రవళిక, ఫార్మసీ అధికారులు స్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్లు వై వెంకటేష్, కె వెంకటేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.



# మేయర్ మమత కు గణేష్ ఉత్సవ సమితి ఘన సన్మానం

**పాలమూరు అభివృద్ధికి పరస్పర సహకారం అవసరమని విశ్వ హిందూ పరిషత్ పిలుపు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
పాలమూరు పట్టణంలో ఆధ్యాత్మిక, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మేయర్ మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పట్టణ ప్రముఖుల సమక్షంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో స్వీకరించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పట్టణ సమగ్ర అభివృద్ధి, పారదర్శక పరిపాలన, మౌలిక వసతుల మెరుగుదల, శుభ్రత, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. గణేష్ ఉత్సవ సమితి వంటి సాంస్కృతిక సంస్థలు సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషద్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ధర్మం, సంస్కృతి, సమాజ శ్రేయస్సును కాపాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. పాలమూరు పట్టణంలో హిందూ సమాజ ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణలో గణేష్ ఉత్సవ సమితి ముందుండాలని పేర్కొన్నారు. నూతన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ



పట్టణాభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. పాలమూరు పట్టణ అభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, సమాజ శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని కార్యక్రమంలో నిర్ణయించారు. ఈ సన్మాన కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి బాలయ్య, మనోహర్ రెడ్డి, గోపాల్ యాదవ్, రాములు, అంజయ్య, మోహన్ యాదవ్, వసంతపు వెంకటేష్, లక్ష్మణ్, నాగరాజు, రెబ్బ విగ్నేష్, నల్లమద్ది సురేందర్ రెడ్డి, జనార్దన్, మాల్యాద్రి రెడ్డి, బీచని శ్రీధర్, బుచ్చా రెడ్డి, నరేందర్, నలిగేసి లక్ష్మీనారాయణ, సానేమ్ నిరంజన్, శ్రీశైలం, దయనంద్, మఠం మయూర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు.

# ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి





**ఎర్రవల్లి/ఇటిక్యాల(ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 28 :**
ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని ఇటిక్యాల మండల వ్యవసాయ అధికారి రవికుమార్ అన్నారు, శనివారం ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామం రైతు వేదికలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వ్యవసాయ సాంకేతిక ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
ప్రకృతి వ్యవసాయం రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడినిస్తూ భూసారని పెంచుతుందని,రసాయన ఎరువులు పురుగుమందులు వాడకపోవడం వల్ల ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది, జీవామృతం దేశీ ఆవుపేడ 20 కేజీలు మరియు ఆవు మూత్రం రెండు కేజీల బెల్లం 20 లీటర్ల నీళ్ల పుట్టమన్ను పప్పు దినుసులు ఒక కేజీ పైన తెలిపిన మిశ్రమాలను ఒక డబలో వాటిని కలియబెట్టుకుని తయారు చేసుకున్న జీవామృతం మూడు నుంచి నాలుగు రోజులు పంట పొలాలలో పిచికారి చేసుకోవచ్చని తెలిపారు,సాగు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని రైతులకు సూచించారు,పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు దీటుగా నానో యూరియా పనిచేస్తుందని,నానో యూరి పంట పొలాలకు పిచికారి చేయడం వల్ల తక్కువ తెగులు ఉంటాయని రైతులకు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో:సర్పంచ్ అచ్చమ్మ ,ఏఈవో వెంకటేష్ , గ్రామ రైతులు పాల్గొన్నారు

# శాస్త్రీయ పరిజ్ఞానంతో మూఢనమ్మకాలు దూరం

**-ప్రిజం పాఠశాల ప్రిన్సిపాల్ టీ.నిరంజన్**



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 28ప్రజా జ్యోతి**
నేటి సమాజంలోని మూఢనమ్మకాలను ప్రారదోలుటకు శాస్త్రీయ విజ్ఞానం తోడ్పాటుఅవుతుందని ప్రిజం పాఠశాల ప్రిన్సిపాల్ టి. నిరంజన్ అన్నారు.సైన్స్ దినోత్సవం సందర్భంగాశనివారం జిల్లా కేంద్రం ప్రీజాం పాఠశాలలో విద్యార్థులలోని సృజనాత్మకను వెలికి తీయుటకు వ్యక్తిగతంగా మరియు టీం సభ్యులతో 55 విజ్ఞాన ప్రదర్శన నిర్వహించి విజ్ఞాన ప్రదర్శనను పాఠశాల విద్యార్థులు క్షుణ్ణంగా పరిశీలించారు.కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ కృష్ణయ్య,వైస్ ప్రిన్సిపాల్ దేవేందర్ ఉపాధ్యాయులు భరత్,వసంత,రాజు,యాదగిరిరావు,సుస్మిత,రామకృష్ణ,సురేష్,పవన్, బలింద్ర నాయక్,సలీం,రామచందర్, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నంది వడ్డేమాన్ పాఠశాలలో సైన్స్ పరికరాల ప్రదర్శన

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 28ప్రజా జ్యోతి**



జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా బిజినపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వివిధ రకాల సైన్స్ పరికరాలను ప్రదర్శించినట్లు పాఠశాలప్రధానోపాధ్యాయులు జి.మురళీమోహనాచార్యులు తెలిపారు.ముందుగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలను సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.విజ్ఞానం కు సంబంధించిన వివిధ రకాల పరికరాలను ప్రదర్శన చేసి వాటి ఉనికిని విద్యార్థులచేత వివరింపచేసి విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి,సతీష్ రెడ్డి,నూరుద్దీన్,రాజేశ్వర్ రెడ్డి సైన్స్ యొక్క ప్రాధాన్యాన్ని సమాజంలో నెలకొని ఉన్న మూఢనమ్మకాలను తొలగించుటకు సైన్స్ యొక్క పాత్రను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# రెండేళ్ల సమస్యకు పరిష్కారం

## వాటర్ ట్యాంక్ గేటు వాలు మరమ్మతులు చేయించిన గ్రామ సర్పంచ్,కవిత

**చిన్నంబావి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని అమ్మాయిపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ గేటు వాలు గత రెండేళ్లుగా మరమ్మతులకు నోచుకోకుండా సమస్యగా మారింది. ఈ సమస్యపై సామాజిక కార్యకర్త చారకొండ బాబు పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయింది.ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ దృష్టికి సమస్య చేరడంతో తక్షణమే స్పందించారు. గ్రామ వార్డు మెంబర్లు, కార్యకర్తలతో కలిసి కార్యాచరణ రూపొందించి వెంటనే మరమ్మతుల పనులను ప్రారంభించారు. వాటర్ ట్యాంక్ గేటు వాలును సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అలాగే ట్యాంక్ పరిశుభ్రత పనులు చేపట్టి గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి సమస్యను దగ్గరుండి పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.గ్రామస్తుల సహకారంతో అన్ని సమస్యలను క్రమంగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో చొరవ చూపిన గ్రామ సర్పంచ్‌కు, వార్డు మెంబర్లకు గ్రామ ప్రజల తరపున చారకొండ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ




గ్రామ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, వాటర్‌మాన్ మునిస్వామి సహా పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జోరుగా ఎంబీసీ జూనియర్ కళాశాల అడ్మిషన్ల ప్రచారం

## - గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన పాఠశాలల్లో ప్రత్యేక సమావేశాలు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లా కేంద్రంలో వున్న ఎంబీసీ జూనియర్ కళాశాల అడ్మిషన్ల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. శని వారం కులకచర్ల మండలంలోని నాన్చెర్ల, పుట్టపాడు ప్రాంతాల పలు పాఠశాలల్లో కళాశాల ప్రతినిధులు విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశమై కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాలు, ఫలితాలు మరియు భవిష్యత్ అవకాశాలపై వివరించారు.ఈ సందర్భంగా పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు సరైన కోర్సు ఎంపికపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఇంటర్ స్థాయిలో బలమైన పునాది వేసుకుంటే ఉన్నత విద్య, పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమబద్ధమైన బోధన, పరీక్షా సన్నద్ధతకు ప్రత్యేక శిక్షణ, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.



గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. తమ ప్రాంతాల్లో కూడా ఇదే విధంగా కళాశాల అడ్మిషన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనుకునే పాఠశాల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు 9346632350 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు, విద్యార్థులు సరైన నిర్ణయం తీసుకోవాలని కళాశాల ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# మక్తల్ లో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

## -విద్యార్థులు మేధస్సుకు పదను పెట్టి అద్భుతమైన ప్రదర్శనలు: తిప్పయ్య స్వామి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): విద్యార్థులు మేధస్సుకు పదను పెట్టి అద్భుతమైన ప్రదర్శనలు చేశారని, భవిష్యత్‌లో భావి శాస్త్రజ్ఞులుగా చిన్నారులు ఎదుగాలని, దాంతోపాటు మన సనాతన ధర్మాన్ని కూడా పాటిస్తూ విద్యార్థులు ముందుకు వెళ్లాలని శ్రీ తిప్పయ్య గురుస్వామి అన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక దయానంద విద్యా మందిర్ పాఠశాల ప్రాంగణంలో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ ప్రదర్శనను శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ అర్చకులు, గురువులు తిప్పయ్య స్వామి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రవేత్తల ప్రయోగాలను వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. సైన్స్ ఫెయిర్‌లో భాగంగా విద్యార్థులు చేసిన సేంద్రియ వ్యవసాయం,రక్త శుద్ధి ప్రక్రియ, మిరుపు మరియు గర్జన, డయాక్సి రైబో న్యూక్లిక్ ఆమ్లం, భూమి భౌతిక లక్షణాలు, 45,22 నమూనాలు,నానోట్యూబ్ నమూనా ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్డ్ బైరిమోట్, ఫుడ్ కోర్టు, స్పేసూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాటితో పాటు ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు.

భౌతిక,రసాయన,సాంఘీక శాస్త్ర, జీవశాస్త్రాలలోని విషయాల అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతీ సంవత్సరం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన ప్రదర్శన) నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత,శాస్త్రీయ నైపుణ్యత మెరుగుపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కర్నె లక్ష్మి, ఉపాధ్యాయులు కునాల్, ప్రదీప్, శ్రీలత, శిల్పా, సంధ్య, నాగవేణి, లత,బానేశ్వరి, భాగ్యలక్ష్మి, అంజలి,అరుణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన కురుమయ్య

### -సన్మానించిన ఎస్టియు సంఘం నాయకులు



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 28ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండల నూతన విద్యాధికారిగా డి.కురుమయ్య శనివారం బాధ్యతలుస్వీకరించారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ఎమ్మార్సీ భవనంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.గుడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గా ఉన్న కుర్మయ్యను ప్రభుత్వ విద్యాశాఖ నాగర్ కర్నూలు మండల విద్యాధికారిగా నియమించింది. ఈ కార్యక్రమంలో ఎ.స్టి.యూ.రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రమేష్, కార్యదర్శి డి.ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి ఎస్.మురళి అసోసియేట్ ప్రెసిడెంట్ కరుణాకర్,ఎస్. ఈశ్వర్,నరసింహ,నారాయణ,బాలస్వామి, మధుసూదన్ రెడ్డి,ఉపాధ్యాయులు,తదితరులుపాల్గొన్నారు.

## మోమినాపూర్ గ్రామంలో బోరులో పుష్కలంగా నీరు గంగ దేవతకు ప్రత్యేక పూజలు



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి28:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని మోమినాపూర్ గ్రామంలో బీసీ కాలనీ గూళ్ళ గేరిలో మంచినీటి సౌకర్యార్థం త్రవ్వించిన బోరులో పుష్కలంగా నీరు రావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొందిబోరులో సమృద్ధిగా నీరు రావడంతో గ్రామ సర్పంచ్ శ్రీగూళ్ళ శ్రీదేవి రవికుమార్ గారి ఆధ్వర్యంలో గంగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కాలనీవాసులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.నీటి సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహులు,బంటు బాలప్ప,నీరేటి ఆనంద్, బంటు బీములు,దొడ్లే బలరాం,బంటు శ్రీనివాస్,నీరేటి కనకప్ప,తిమ్మప్ప,బలిజ రాజశేఖర్,గూళ్ళ కథలప్ప,గొల్ల గోవిందమ్మ, గొల్ల అనంతమ్మ, గ్రామ ప్రజలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఏంజెల్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం

**కృష్ణ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28**

కృష్ణ మండల పరిధిలోని గుడ్డబల్లూర్ గ్రామ శివారులో టైరోడ్‌లో ఉన్న లిటిల్ ఏంజెల్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ శాస్త్ర ప్రదర్శనలు, ప్రయోగాలు నిర్వహించారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సైతం కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి ప్రాధాన్యతను వివరించే ప్రసంగాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా గుడేబల్లూరు పంచాయతీ సెక్రటరీ రఘు స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. శాస్త్ర విజ్ఞానం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని, చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమం విద్యార్థుల శాస్త్ర అవగాహన పెంపొందించడంలో సహాయపడిందని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

